# తెలంగాణ కెరటం
# TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 45 బుధవారం 25.03.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## ఎస్సీ ఎస్టీ వర్గాలను నిండా ముంచిన కాంగ్రెస్ పార్టీ



వేల్పూర్, తెలంగాణ కెరటం: వేల్పూర్ మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఎస్సీ, ఎస్టీ నాయకులు పసుల ముత్తేన్న,నీరడి భాగ్య, మైలారం సుధాకర్, శర్మ నాయక్,తిరుపతి నాయక్, రాజన్న,గంధం మహిపాల్, మాలవత్ ప్రకాష్, గడలా ప్రసాద్, తుక్కజీ నాయక్, పర్స నవీన్ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి తెలంగాణ సబ్బండ వర్గాలను మోసం చేసింది.మూడు బడ్జెట్లలో వేల కోట్ల రూపాయలు పెట్టినామని చెప్పి అత్యంత స్వల్పంగా ఖర్చు చేసింది. సబ్ ప్లాన్ అమలును పక్కన పెట్టింది.అన్నింటికంటే దారుణంగా ఈ సంవత్సరం బడ్జెట్లో దేశంలో ఎక్కడా లేని విధంగా 70% నిధులను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే నిధుల్లోనూ కోత పెట్టింది.70% నిధుల కోత అంటే ఎస్సీ, ఎస్టీ జీవితాల పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దాడి అని చెప్పవచ్చు. ప్రతి ఏటా ప్రతి వర్గానికి నిధులను పెంచిన ప్రభుత్వాలని చూసాము కానీ, మొదటిసారి 37 వేల కోట్ల రూపాయల భారీ నిధులను కోత విధించిన దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నది.గత ఏడాది సుమారు 57 వేల కోట్ల రూపాయలు కేటాయించినామని చెప్పుకున్న ప్రభుత్వం, ఈసారి గంప గుత్తగా కేవలం 19 వేల కోట్లు మాత్రమే కేటాయించి 37 వేల కోట్ల రూపాయలను కోత పెట్టింది.ఇది సామాజిక న్యాయం ఏమాత్రం కాదు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి అభివృద్ధిని, భవిష్యత్తును సమాధి చేయడమే.ఇక నిధుల కోత మాత్రమే కాదు, ఎన్నికల ముందు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలులోనూ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు.మల్లికార్జున ఖర్గే ఇచ్చిన ఈ చేవెళ్ల డిక్లరేషన్ ఎస్సీ, ఎస్టీలను మూడు సంవత్సరాలలో అడుగడుగునా మోసం చేస్తూనే ఉన్నదని అన్నారు.అంబేద్కర్ అభయ హస్తం కింద కేసీఆర్ ఇస్తున్న10 లక్షలు కాదు,12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటిదాకా ఒక్క వ్యక్తికి కూడా ఈ పథకాన్ని అమలు చేయలేదని అన్నారు.దళిత బంధు పథకంలో ఉన్న10 లక్షలను పక్కన పెట్టింది,12 లక్షల రూపాయల ఊసే ఎత్తడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18%, ఎస్టీలకు 12% రిజర్వేషన్లు అని చెప్పి కనీసం దాని గురించి మాట్లాడలేదని ప్రశ్నించారు. పోడు పట్టాల పంపిణీ చేస్తామని చెప్పి ఇప్పటిదాకా దాని గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు.సమ్మక్క-సారక్క గిరిజన గ్రామీణ అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టి తద్వారా ప్రతి గూడెం, తాండా, గ్రామ పంచాయితీలకు ప్రతి ఏటా 25 లక్షలు కేటాయిస్తామని చెప్పి ఇప్పటిదాకా ఒక్క గ్రామ పంచాయితీకి 25 పైసలు కూడా ఇవ్వలేదని తెలిపారు.మాల, మాదిగ ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు, ప్రతి కార్పొరేషన్ కి 750 కోట్ల రూపాయల నిధుల కేటాయింపు అని చెప్పి మోసం చేసిందని అన్నారు.

**ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు విద్యాజ్యోతిల పథకం**

10వ తరగతి పాస్ అయితే 10,000/ ఇంటర్ పాస్15,000/- డిగ్రీ పూర్తి 25,000/-పీజీ, 1,00,000/-ఎంఫిల్, పీహెచ్ఎ 5,00,000/ అందజేస్తామని చెప్పింది.కానీ ఒక్క విద్యార్థికి నయా పైసా ఇప్పటిదాకా చెల్లించలేదని ఇంత దారుణంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం దేశ చరిత్రలో లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని, ఎస్సీ,ఎస్టీ బిడ్డలు ఈ అన్యాయాన్ని తిప్పికొడతారని హెచ్చరిస్తున్నారు. ఈ సమావేశంలో తాళ్ళ రాజన్న, జిన్నా శోభన్,సౌడ రమేష్,మోహన్ దాస్,లక్కం నర్సయ్య, కళ్యాణ్,సాయన్న తదితరులు పాల్గొన్నారు..

## గ్యాస్ కొరత.. నష్టాల ఊబిలోకి హోటల్స్

తెలంగాణ కెరటం: పశ్చిమాసియా సంక్షోభం, ఇంధన దిగుమతుల అంతరాయం కారణంగా దేశవ్యాప్తంగా కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడి హోటల్ రంగం కుదేలవుతోంది. హైదరాబాద్‌లో వేలాది హోటళ్లు, చిన్న టిఫిన్ సెంటర్లు మూతపడే పరిస్థితికి చేరాయి. ఈ సంక్షోభం వల్ల కొన్ని హోటళ్లు మెనూ తగ్గించడమే కాకుండా, బిల్లులపై ప్రత్యేక చార్జులు వసూలు చేస్తున్నాయి. కొందరు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని హోటల్స్‌ను నడిపిస్తున్నారు. ఖర్చు పెరగడంతో యజమానులు ధరలు కూడా పెంచుతున్నారు. దేశ వ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ కొరత వల్ల కొందరు వాటిని మూసివేశారు. ఖర్చులు భరించలేక కొందరు హోటళ్లలో మెనూలను తగ్గించుకుంటున్నారు. మరికొందరు కట్టెలను వినియోగించి వంట చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కట్టెలతో వంట చేయడం సమయం ఎక్కువ తీసుకుంటోంది. గ్యాస్‌తో 30-35 నిమిషాల్లో అయ్యే వంట, ఇప్పుడు గంటకు పైగా సమయం పడుతోంది. దీంతో కస్టమర్లు వెయిట్ చేయలేక వెళ్లిపోతున్నారు.

## వరుసగా ఐదవసారి జెడి (యు) అధ్యక్షుడిగా నితీష్ కుమార్



పాట్నా : తెలంగాణ కెరటం: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జెడి(యు) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జెడి(యు) అధ్యక్షుడిగా నితీష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికవడం వరుసగా ఇది ఐదవసారి. ఈ వివరాలను రాజ్యసభ మాజీ ఎంపి, రిటర్నింగ్ అధికారి అనిల్ ప్రసాద్ హెగ్డే మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్ అలియాస్ లలన్ సింగ్‌లు నితీష్‌కు ఎన్నిక ధ్రువ పత్రాన్ని అందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే.

## హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఎస్‌సి హోదాకు అర్హులు



న్యూఢిల్లీ : తెలంగాణ కెరటం: హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఎస్‌సి హోదాను పొందగలరన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు మంగళవారం సమర్థించింది. క్రైస్తవ మతం సహా ఒక వ్యక్తి ఏ మతంలోకి మారినా, ఎస్‌సి కమ్యూనిటీ సభ్యులకు లభించే ప్రయోజనాలను పొందలేరని పేర్కొంది. "హిందూ మతం కాకుండా వేరే మతాన్ని అనుసరించే ఏ వ్యక్తి కూడా షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిగా పరిగణించబడరు" అని నిర్దేశించే రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వు, 1950లోని క్లాజ్ 3ను జస్టిస్ పి.కె.మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పులో ప్రస్తావించింది. ఈ నిబంధన కింద ఉన్న పరిమితి సంపూర్ణమైనదని పేర్కొంది. 1950లోని క్లాజ్ 3లో పేర్కొనబడని ఏ మతంలోకి అయినా ఎస్‌సి సభ్యుడు మారితే, అతను రిజర్వ్ కేటగిరీ హోదాను కోల్పోవడానికి దారితీస్తుందని కోర్టు పేర్కొంది. క్రైస్తవమతంలోకి మారిన ఎస్‌సి వ్యక్తి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్ట ఉల్లంఘన జరిగిందని వాదించలేరని తెలిపింది.క్రైస్తవమతంలోకి మారి, ప్రస్తుతం పాస్టర్‌గా వ్యవహరిస్తున్న ఒక వ్యక్తి, తనపై దాడికి పాల్పడ్డారంటూ కొంతమంది వ్యక్తులపై షెడ్యుల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ ) చట్ట కింద దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులిచ్చింది.



## ..ఆ విద్యార్థులను ఆదుకోవాలి

### ఓవర్సీస్ విద్యా నిధులు రిలీజ్ చేయాలి

- నిధులు విడుదలకాక విదేశాల్లో విద్యార్థుల అవస్థలు
- వారి భవిష్యత్ కాపాడాలని ప్రభుత్వానికి సూచన
- అసెంబ్లీలో ప్రస్తావనకు తెచ్చిన కేటీఆర్

3

బీఆర్ఎస్ ప్రభుత్వం 'ఓవర్సీస్ విద్యా నిధి' పథకం ద్వారా దళిత, గిరిజన, బీసీ విద్యార్థులకు సాయం అందించిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ పథకం నీరుగారిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో మంగళవారం ఈ అంశంపై మాట్లాడారు

## అధ్వానంగా రహదారులు


### హైదరాబాద్ రోడ్లపై అసెంబ్లీలో రచ్చ



- ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- కనీసం గుంతలు పూడ్చే నాథుడు లేడని విమర్శలు

3

హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితిపై నగర పరిధిలోని ఎమ్మెల్యేలు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడిందని.. రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హైదరాబాద్ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. నగరంలో రోడ్లను పట్టించుకునే నాథుడే కరవయ్యాడని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ సేఫెస్ట్ ప్లేస్‌గా ఉండేదని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అసెంబ్లీలో ప్రస్తావనకు తీసుకొచ్చారు. తెలంగాణ కెరటం:




## నియోజకవర్గాల.. పునర్విభజన!

### 816కు పెరగనున్న లోక్‌సభ స్థానాలు

- ఈ సెషన్‌లోనే పునర్విభజన బిల్లు.. వేగంగా అడుగులు వేస్తున్న కేంద్రం
- వామపక్ష, ఎన్డీఏ కూటమి పార్టీలతో చర్చలు.. కాంగ్రెస్‌తో అమిత్ షా భేటీ!
- 2011 జనాభా ప్రతిపాదికన 50శాతం సీట్లు పెంపు.. 816కు లోక్‌సభ సీట్లు
- అసెంబ్లీల సీట్లు 4,123 నుంచి 6,185 పెరుగుదల
- లోక్‌సభ, అసెంబ్లీలో 33% మహిళలకు రిజర్వేషన్

5

దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ స్థానాలను 50శాతం పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి సిద్ధమైంది. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలు 816కి పెరగనున్నాయి. ఇదే విధంగా దేశ వ్యాప్తంగా అసెంబ్లీ స్థానాలు కూడా 4,123 నుంచి 6,185కు పెరుగుతాయి. అటు లోక్ సభలోనూ, ఇటు అసెంబ్లీలోనూ 33% సీట్లు మహిళల కోసం రిజర్వ్ చేస్తారు. ఈ ప్రతిపాదనలో భాగంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు గణనీయంగా పెరగనున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాలు 26కు.. అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి పెరగనున్నాయి. అదే విధంగా ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి.. అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 263కు చేరే అవకాశం ఉంటుంది. తెలంగాణ కెరటం:

## ఏప్రిల్ రెండు నుంచి సల్లేశ్వరం జాతర ఉత్సవాలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24): తెలంగాణలో మరో అమర్నాథ్ యాత్ర గా భావించే సర్లేశ్వరం జాతర ఏప్రిల్ 2 నుంచి ప్రారంభం కానుంది నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్, లింగాల మండల పరిధిలో గల దట్టమైన నల్లమల అడవుల్లో కొండలు, గుట్టలు దాటుతూ సాగే సలేశ్వరం జాతర ఏప్రిల్ రెండు నుంచి ఆరు వరకు జరగనుంది. ఏ త్తైన కొండల మధ్యన లోతైన లోయలో ఈ అద్భుత క్షేత్రం కొలువై ఉంది. ఏడాది పొడవునా తెరిచే పరిస్థితి ఉండదు. ప్రారంభమై నాలుగు ఐదు రోజుల్లో ముగుస్తుంది. హైదరాబాదు నుంచి శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి నుండి కొండలు గుట్టలు దాటుకుంటూ లోయల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక,నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కొండకోనల్లో, జాలువారే జలపాతాల మధ్యాహ్న కొలువై ఉన్న లింగమయ్య స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పౌర్ణమి రోజు స్వామివారిని దర్శించుకుంటే భక్తుల కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

## అచ్చంపేటలో పెట్రోల్ కొరత పుకార్లు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో సోమవారం రాత్రి పెట్రోల్ కొరత పుకారులతో పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు బారులు తీరాయి పెట్రోల్ బంకుల్లో స్టాక్ అయిపోయిందానే ప్రచారం సోషల్ మీడియాలో రావడంతో వాహనదారులు ఒక్కసారిగా బంకుల వద్దకు తరలివచ్చారు. తెల్లవారుజాము 5 గంటల నుంచి పెట్రోల్ బంకుల వద్ద ద్విచక్ర వాహనాలు రద్దీ పెరిగింది. అయితే ఇవన్నీ కేవలం ఆ వాస్తవాలని బంకుల్లో తగినంత స్టాక్ అందుబాటులో ఉందని యజమానులు స్పష్టం చేశారు. పుకార్లను నమ్మి ఆందోళన చందవద్దని వినియోగదారులకు పెట్రోల్ బంక్ యజమానులు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలలో పాము కలకలం పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ సుమన్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలోకి మంగళవారం పాము రావడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయులు వెంటనే స్నేక్ క్యాచర్ సుమన్ కు సమాచారం అందించారు. వెంటనే సుమన్ పాఠశాలకు చేరుకొని ఆయన సమాజ్ఫూర్తితో పామును పట్టుకుని అడవి ప్రాంతాల్లో విడిచిపెట్టారు. ప్రమాదం తప్పడంతో పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఊపిరిపించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్ స్నేక్ క్యాచర్ సుమన్ ను అభినందించారు.

## అచ్చంపేట పట్టణంలో 39.1 లక్షలకు పశువుల సంత వేలం



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో పశువుల సంత వేళలో జగజ్జీవన్ రావ్ అత్యధికంగా 39, 01,00 లక్షల రూపాయలకు టెండర్ పాడి దక్కించుకున్నారు. అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో 2026-27 సంవత్సరాలకు సంబంధించిన అధికారిక టెండర్ ప్రక్రియ మంగళవారం నిర్వహించారు. అయితే మొత్తం 20 మంది కౌన్సిలర్లు పదిమంది మహిళలు ఉండగా కేవలం ఒక్క మహిళా కౌన్సిలర్ మాత్రమే అండర్ ప్రక్రియకు హాజరయ్యారు మిగిలిన మహిళా ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్తలు హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ప్రతి శనివారం జరిగే ఈ సంతలో మున్సిపల్ నిబంధనలు ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు టెండర్దారునికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు కౌన్సిలర్లు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో స్నేచర్ క్యాచర్ సుమన్ కు మంత్రి అభినందనలు




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉపనదుల మండలం పెనుమెల్ల గ్రామానికి చెందిన సుమన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ నల్లమల ప్రాంతంలో పాముల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్నారుఅ పాముకాటు ఘటనలు ఎక్కువగా జరుగుతున్న నేపద్యంలో ప్రజలను రక్షించాలని ఉద్దేశంతో పాములను చంపకుండా వాటిని పట్టుకుని అడవి ప్రాంతంలో విడిచి పెడుతూ నియోజకవర్గంలో సేవలు అందిస్తున్నారు.ఎంతటి విష సర్పాల నైనా పట్టడంలో నేర్పరి:- స్నేక్ క్యాచర్ సుమన్ ఎంతటి విష సర్పాలను అయినా పట్టణంలో ప్రత్యేక నైపుణ్యం ఉంది అచ్చంపేట ప్రాంతంలో ఎవరైనా పాముకాటుకు గురై ఆస్పత్రికి చేరితే వైద్యులు సుమన్ సంప్రదించి పాము స్వభావాన్ని నిర్ధారించుకుంటారు. దాని ఆధారంగా బాధితులకు సరైన చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా గాయపడిన పాములకు వెటర్నరీ వైద్యుల సహాయంతో చికిత్స చేయించి వాటిని తిరిగి అడవిలో విడిచిపెడతాడు సుమన్. స్నేక్ క్యాచర్ సుమన్ చేస్తున్న సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా ప్రశంస ప్రభుత్వం అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుమన్ సేవలను అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహకార అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు కొనసాగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, డీఎఫ్ రేవంత్ చంద్ర,ప్లైయింగ్ స్క్వాడ్ ఎఫ్డిఓ రామ్మోహన్, మరియు రామ్మూర్తి, చంద్రశేఖర్, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్న చూపా...?



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వనికి చిన్న చూపా.. అని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం హైదర్ పెల్లి గ్రామంలో మొక్కజొన్న పంట కుప్పలను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు ఇప్పటి వరకే దాదాపుగా సగం వరకు దళారులకు అమ్ముకొని క్వింటాలుకు 800 రూపాయలు నష్టపోయారని అన్నారు. ఈ ప్రభుత్వం సరైన సమయానికి ఎరువులు పంపిణీ చేయడంలో విఫలం అయిందని, నకిలీ విత్తనాలు అరికట్టలేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో విత్తనాల ధర కూడా విపరీతంగా పెంచారని ఆరోపించారు. రైతుబంధు, రుణమాఫీ చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని తీవ్రంగా మోసం చేసిందని అన్నారు. వర్షాలకు నష్టపోయిన పంట నష్టపరిహారం కూడా చెల్లించలేదని అన్నారు. ప్రభుత్వం వరి పంటతో పాటు మొక్కజొన్న కూడా క్వింటాలకు 500 చొప్పున బోనస్ తో పాటు మద్దతు ధర 2400 రూపాయలు ఇవ్వాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ లు అంజయ్య, బుర్ర ప్రవీణ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సోమిశెట్టి రాజేష్, పొడేటి అంజయ్య, లైశెట్టి శంకర్, బాధే భీమయ్య, ఓడ్నాల రాములు, ఇమ్మడి ఆదిరెడ్డి లైశెట్టి నర్సయ్య, బదినపెల్లి శ్రీనివాస్, గంగాధర్, దుబ్బరాజం, బోనగని శేఖర్, లైశెట్టి గంగారెడ్డి, ఆకుల దుబ్బరాజం, భూమయ్య, పొడేటి గంగన్న, నర్షవ్వ, నలువల అశోక్, లైశెట్టి చిన్న గంగారాం, పుప్పాల రాజం, లైశెట్టి శశి, దాసరి చిన్న గంగారాం, ప్రశాంత్, మధుకర్, చందు, రవి, మహేష్, కిషన్, శేఖర్, రాకేష్, నరేష్, హరీష్ సాగర్ ప్రవీణ్, రైతులు ఆకుల లక్ష్మి, లైశెట్టి వెంకటేష్, చిత్తారీ అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వంట గ్యాస్ కు ఎలాంటి కొరతలేదు, ప్రజలు ఆందోళన చెందవద్దు



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24.జిల్లాలో వంట గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీల తో జిల్లాలో గ్యాస్ వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా, అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ వినియోగదారులు ఒక బుకింగ్ నుంచి మరొక బుకింగ్ వరకు కనీసం 45 రోజుల వ్యవధి ఉండేలా చూసుకోవాలని సూచించారు. తరచుగా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు.గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత, సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు. ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు. షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా ప్రజలకు మరోసారి తెలియజేయునది ఏమనగా, గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గ్యాస్ అందుబాటు సక్రమంగా కొనసాగుతోంది. కాబట్టి ప్రజలు అపోహలు, వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామా రావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, మేనేజర్ రాంబాబు, డిఏఓ శ్రీధర్ రెడ్డి, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ (టీబీ)ను జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించాలి



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24.ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన పై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025నుండి జిల్లా వ్యాప్తంగా 52, 901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్ లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీ లకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, ప్రస్తుత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్వోడిలు డాక్టర్ గురు రాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్ధన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓలు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ఆర్డిఓ వేణు మాధవ్, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగడి వేలం పాట 28 లక్షల 93 వేల రూపాయలు



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కార్యాలంలో 2026-27 సంవత్సరానికి మరిపెడ పట్టణ అంగడి వేలంను మంగళవారం మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ విజయానంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డిముఖ్య అతిధిగా పాల్గొన్నారు., అంగడి వేలాన్ని మహ్మద్ వసీం 28లక్షల 93 వేలకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జాటోతు సురేష్మెరుగు రాము గంట్ల గౌతమ్ రెడ్డి,బోడ భాస్కర్ ,జియో రమేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష్యుడు షేక్ తాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖలీల్ అలువాల ఉపేందర్ ప్రజాపతి,గంధసిరి భిక్షపతి షేక్ ఖాదర్ కుడితి నర్సింహా రెడ్డి గుండగాని వెంకన్న బాషిపంగు రవికాంత్, యుగంధర్, పరశురాములు, సైదులు, గంధసిరి కృష్ణమూర్తి లచ్చిరాం కరణ్ సింగ్ చెన్నూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు..




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం సూర్యాపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆపరేషన్ రోప్. కార్యక్రమం చేపట్టడం జరిగినదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. దీనిలో భాగంగా మంగళ వారంలికుడ కుడ రోడ్డులి లో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ అలైవ్, రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

## మొకట్రావుపేట్ బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యాగండ్ల మల్లేష్



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 24 జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెలగటూర్ మండలం మొక్కట్రావ్ పేట గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా యాగండ్ల మల్లేష్ ని ఏకగ్రీవంగ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎన్ పార్టీ వెల్గటూర్ మండల నాయకులు,చల్లూరి రామచందర్ గౌడ్, జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్,వర్మ మూగల సత్యం, కొప్పుల సురేష్, బాలసాని సత్యం, పర్ష కోటయ్య, రంగు తిరుపతి గౌడ్, మొక్కట్రావ్ పేట గ్రామ నాయకులు:- జగడం కోటి, యాగండ్ల తిరుపతి, బుద్ధి మల్లేష్, కొప్పుల రత్నం, కొప్పుల బాపు, మల్యాల అంజి, బండారి బొందయ్య, కొప్పుల ఏలియా, కొప్పుల విజయ్, మల్యాల భీమయ్య, బోరే భీమయ్య, రాజనాల సురేష్, మేకల రాజేశ్వరి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ మండల వార్డు మెంబర్ల సంఘం అధ్యక్షుడు జగతి అశోక్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 24 వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల వార్డు మెంబర్ల సంఘం ఏదౌల్తాబాద్ మండల వార్డు మెంబర్ల సంఘంర్పాటు చేయడం జరిగింది మండల అధ్యక్షుడు జగతి అశోక్ ఉపాధ్యక్షులుగా బెల్లం అనిత ప్రధాన కార్యదర్శి మంత అంజయ్య ట్రెజరర్ సాయిలు కుప్పగిరి కార్యవర్గ సభ్యులుగా పుష్పాల్ రెడ్డి జములప్ప మల్లేష్ రాములు అనంతయ్య చంద్రప్ప శ్రీనివాస్ నాగేష్ అశోక్ తదితరులను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వార్డు మెంబర్లు మండలాధికారులు పాల్గొన్నారు.

# అధ్వానంగా రహదారులు

- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- కనీసం గుంతలు పూడ్చే నాథుడు లేడని విమర్శలు

## హైదరాబాద్ రోడ్లపై రచ్చ



**తెలంగాణ కెరటం:** హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితిపై నగర పరిధిలోని ఎమ్మెల్యేలు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడిందని.. రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హైదరాబాద్ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. నగరంలో రోడ్లను పట్టించుకునే నాథుడే కరవయ్యాడని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ సేఫెస్ట్ ప్లేస్‌గా ఉండేదని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అనేక రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని గుర్తుచేశారు. హైదరాబాద్ వాతావరణం చాలా బాగుంటుందని తలసాని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మళ్లీ హైదరాబాద్ తిరిగొస్తేనే హాయిగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ప్రగతి సాధించిందని చెప్పారు. కేటీఆర్ నాయకత్వంలో సిటీ రోడ్లు బ్రహ్మాండంగా తయారయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక హైదరాబాద్ రోడ్లకు దుర్దశ వచ్చిందని మండిపడ్డారు. గంటల తరబడి రోడ్లపై నరకం చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో రూ.70 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి జరిగిందని తలసాని గుర్తుచేశారు. కాంగ్రెస్ వచ్చాక రెండేళ్లలో హైదరాబాద్ నగరం అధ్వాన్నంగా తయారైందని విమర్శించారు. నగరంలో ఎస్టీపీలు కట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు.

### ఆరంభ శూరత్వమే: సబితా ఇంద్రారెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్ల టెండర్లు రద్దు చేసిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎయిర్‌పోర్టు రోడ్డు నుంచి శ్రీశైలం హైవే వరకు టెండర్లు పిలిచి ఈ సర్కార్ తట్టెడు మట్టి తీయలేదని మండిపడ్డారు. టెండర్లు వచ్చిన వాటికి కూడా పనులు జరగడం లేదని విమర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు ఫొటోలకు పోజులిచ్చి వెళ్లిపోయారని అన్నారు. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రణాళికబద్ధంగా డెవలప్‌మెంట్ చేశామని సబితా ఇంద్రారెడ్డి గుర్తుచేశారు. ఈ ప్రభుత్వానికి ఆరంభ శూరత్వమని ఎద్దేవా చేశారు.

### పట్టించుకునే నాథుడే లేడు: ముఠా గోపాల్



ముషీరాబాద్‌లో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని ఎమ్మెల్యే ముఠా గోపాల్ విమర్శించారు. పద్మారావునగర్, గంగపుత్ర కాలనీ, పార్సిగుట్టలో రోడ్లు పాలయ్యాయని తెలిపారు. చిక్కడపల్లిలో రోడ్ల విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సుందరయ్య పార్క్ చుట్టుపక్కల రోడ్లు కూడా అధ్వాన్నంగా ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా రోడ్ల సమస్యను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చిందని ముఠా గోపాల్ తెలిపారు. ఇతర ప్రాంతాల వాళ్లు కూడా ఇక్కడ స్థిరపడ్డారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు హైదరాబాద్ నుంచి తరలిపోతున్నారని చెప్పారు. హైదరాబాద్ సిటీ అద్భుతమని రజినీకాంత్ కొనియాడారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రోడ్లను పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.

### నగర అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది: కేపీ వివేకానంద



బీఆర్ఎస్ హయాంలో గత పదేండ్లు హైదరాబాద్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. అందుకే హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్‌కు గొప్ప విజయం అందించారని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. అండర్ పాస్‌ల నిర్మాణానికి ఎంత ఖర్చు చేస్తున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రగతి కుంటుపడిందని కేపీ వివేకానంద అన్నారు. సర్కార్ చెప్పేదొకటి చేసేదొకటి అని విమర్శించారు. చిన్న చిన్న లింకు రోడ్ల నిర్మాణంలోనూ నిర్లక్ష్యమే ఉందని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మంజూరైన ఫ్లై ఓవర్లను కూడా పూర్తి చేయడం లేదని తెలిపారు.

### ట్రాఫిక్ సమస్యలు తీర్చాలి: సుధీర్ రెడ్డి



హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో కొత్త రోడ్లు వేసే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. నాగోల్ నుంచి గండిపేట వరకు ఈస్ట్ వెస్ట్‌ను లింక్ చేయాలని కోరారు. హైదరాబాద్ అభివృద్ధి జరగాలంటే ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని సూచించారు. అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు.

# .. ఆ విద్యార్థులను ఆదుకోవాలి

- నిధులు విడుదలకాక విదేశాల్లో విద్యార్థుల అవస్థలు
- వారి భవిష్యత్ కాపాడాలని ప్రభుత్వానికి సూచన
- అసెంబ్లీలో ప్రస్తావనకు తెచ్చిన కేటీఆర్

## ఓవర్సీస్ విద్యానిధులు రిలీజ్ చేయాలి



**తెలంగాణ కెరటం:** బీఆర్ఎస్ ప్రభుత్వం 'ఓవర్సీస్ విద్యా నిధి' పథకం ద్వారా దళిత, గిరిజన, బీసీ విద్యార్థులకు సాయం అందించిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ పథకం నీరుగారిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో మంగళవారం ఈ అంశంపై మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ పథకం కింద ఎంపికై విదేశాల్లో చదువుకుంటున్న అనేక మంది తెలంగాణ విద్యార్థులు డబ్బులు రాక అల్లాడుతున్నారనీ.. ఇది బాధాకరం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఈ పథకం ద్వారా సుమారు 7వేల మంది విద్యార్థులు అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో చదివారని.. ప్రతి విద్యార్థికి ₹20 లక్షల వరకు సహాయం అందించామని గుర్తుచేశారు.. ఈ పథకం దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు గొప్ప అవకాశంగా మారిందన్నారు..



### నిధులు విడుదల చేసి ఆదుకోవాలి..

కాగా, 2025 అక్టోబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ₹303 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించిందని. మార్చి 2026 నాటికి ఆ నిధులు ఇంకా విడుదల కాలేదని కేటీఆర్ ప్రస్తావించారు. దాదాపు 2,500 మంది విద్యార్థులు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. విదేశాల్లో ఉన్న విద్యార్థులు ఫస్ట్ సెమిస్టర్ ఫీజు చెల్లించి, సెకండ్ సెమిస్టర్ ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు, మాకు సందేశాలు పంపుతున్నారు అని కేటీఆర్ అన్నారు. అమెరికా, లండన్, జర్మనీలో ఉన్న తెలంగాణ విద్యార్థులు.. హాస్టల్ ఫీజులు, లివింగ్ ఖర్చులు చెల్లించలేక డిప్రెషన్‌లో ఉన్నారనీ, కొందరు కోర్సు మధ్యలో ఆపేసే పరిస్థితికి వచ్చేశారని తెలిపారు. ఇది కేవలం డబ్బు సమస్య కాదు. ఇది విద్యార్థుల భవిష్యత్తు. వారి కుటుంబాల ఆశల విషయం అన్నారు. వెంటనే విదేశీ విద్యానిధులు విడుదల చేసి వారి భవిష్యత్‌ను కాపాడాలని కేటీఆర్ సూచించారు

## సూర్యాపేటలో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్.




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24.సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్ చేశారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గుండె శ్రీకాంత్ తండ్రి శ్రీను పెయింటింగ్ వర్క్,అన్నాదురై నగర్ మార్చి శనివారం రాత్రి సూర్యాపేట పట్టణములోని సాయినగర్ నందు గల తూథ్కు నాగేశ్వరరావు ఇంటిలో దొంగతనం జరిగి,సుమారు 03 తులాల బంగారం,సుమారు 20 తులాల వెండి వస్తువులు మరియు 1000 రూపాయల నగదు పోయినదనే ఫిర్యాదు మేరకు ఎస్ ఐ ఏడుకొండలు కేసు నమోదు చేసి, నిందితుడిని పట్టుకొని అతనివద్ద బంగారం, వెండి, నగదును రికవరీ చేసారు.నిందితుడు గత కొద్దిరోజులుగా చెడు అలవాటులకు, మద్యం తాగుటకు అలవాటుపడి సూర్యాపేట పట్టణములోని సాయినగర్ గల తూథ్కు నాగేశ్వరరావు ఇంటిలో దొంగతనం చేసినట్లుగా, అలాగే గత ఫిబ్రవరి నెలలో కోర్ట్ ఆవరణలో గల ఏసీ లకు ఉన్న కాఫర్ వైరును దొంగిలించినట్లుగా అంగీకరించాడు. అలాగే అతనిపై గతంలో కూడా పాత దొంగతనం కేసులు ఉన్నట్లుగా అంగీకరించాడు. నేరస్తుడి వద్ద, 03 తులాల బంగారము, సుమారు 20 తులాల వెండి వస్తువులు 1000 రూపాయల నగదు కోర్ట్ నందు దొంగిలించిన ప్రాపర్టీ అంతయు రికవరీ చేసి,సోమవారం రిమాండ్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో ఐడి పార్టీ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి




తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దాని స్థానే వివిజి రాంజీ పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురి చేసిందని వెంటనే పథకాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మార్చి 24 మంగళవారం రోజున కొరివి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు అనంతరం జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ తిండి అయిన పెట్టండి లేక పనైనా చూపండి అని దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాలు ఇతర ప్రజా సంఘాలు కలిసి పోరాటం చేయడం వల్ల వామపక్ష పార్టీలు పార్లమెంటు సభ్యులు సతసభల్లో పోరాటం చేసిన ఫలితంగా యూపీఏ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజులు పని గ్యారెంటీ చేస్తూ పని కల్పించే విధంగా ఉపాధి హామీ చట్టం చేసింది బిజెపి అధికారంలో వచ్చినప్పటినుండి ఉపాధి నిర్వీర్యం చేయుటకు అనేక చర్యలు చేపట్టింది పట్టణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి పని కల్పించి వలసలను నివారించాలని కోరారు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు అయిన మంచినీరు ప్రాథమిక కిట్టు ఎండకు తట్టుకోవడానికి టెంటు పనిముట్లు గడ్డపార తట్ట సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని నాగయ్య అన్నారు ఆధార్ కార్డు ఆధారంగా వేతనాలు చెల్లించే విధానం రద్దు చేయాలని ఆన్లైన్ మాస్టర్ విధానం రద్దు చేయాలని పని దినాలను 200 రోజులకు పెంచి రోజు కూలి రూ 600 ఇవ్వాలని కేంద్ర బడ్జెట్లో పదానికి రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత నెలవారి వేతనాలు చెల్లించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లేని పక్షంలో గ్రామీణ పేదలను సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య సంఘం జిల్లా నాయకులు గంధసిరి శ్రీనివాస్ మండల నాయకులు కట్ల కిష్టయ్య వీరభద్రం ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని డి.ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 24 వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని డి.ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్‌ను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ఈ రోజు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా అక్కడి పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి పనితీరు, విధులు తదితర అంశాలపై సమాచారం తెలుసుకున్నారు. తదుపరి, హెడ్ క్వార్టర్స్‌లోని వివిధ విభాగాలను ఎస్పీ సందర్శించి ఆర్మరీ రూమ్, డ్యూటీ ఆఫీసర్స్ రూమ్, బి.డి టీమ్ రూమ్ వంటి ముఖ్య విభాగాల పనితీరును పరిశీలించారు. అలాగే ఆర్ఐ ఆఫీస్, డిఎస్పి ఆఫీస్‌లను పరిశీలించి, అక్కడి నిర్వహణ విధానాలపై సూచనలు చేశారు. అనంతరం పోలీస్ క్యాంటీన్, డి.ఏ.ఆర్ పరిసరాలు, ఎం.టి సెక్షన్, గ్యాస్ ఆఫీస్, గ్యాస్ గోదాం, వాటర్ ప్లాంట్ వంటి విభాగాలను కూడా సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా క్లూస్ టీమ్‌కు సంబంధించిన మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ నుండి వచ్చిన ప్రత్యేక వాహనాన్ని పరిశీలించి, దాని వినియోగం మరియు నిర్వహణపై ఆరా తీశారు. అలాగే వాటర్ ప్లాంట్ వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరీక్షించి, శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "జిల్లా పోలిడ్ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ అనేది జిల్లా రక్షణ వ్యవస్థకు వెన్నెముక వంటిది. ఇక్కడ పనిచేసే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పాటు తమ పని ప్రదేశాన్ని కూడా శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడం చాలా అవసరం. నేడు డీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన తనిఖీల్లో పరిసరాలు పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించబడుతున్నాయి అనేది ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఇది పోలీస్ సిబ్బంది క్రమశిక్షణకు నిదర్శనం. హోం శాఖ నుండి వచ్చిన కొత్త క్లూస్ టీమ్ వాహనం నేర పరిశోధనలో మరింత సాంకేతిక సామర్థ్యాన్ని అందిస్తుంది. అలాగే, ఆయుధాలు, వాహనాలు మరియు ఇతర వనరులను అత్యంత జాగ్రత్తగా సంరక్షించడం ప్రతి సిబ్బంది బాధ్యత. పోలీస్ శాఖలో ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన భద్రత, సేవలు అందించగలుగుతాము. అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్ గారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డి.ఏ.ఆర్ డిఎస్పి వీరేష్, ఆర్ఐ నాగరాజు, ఎంటిఓ శ్రీశైలం,ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం"అవును.. మనం టీబీని నిర్మూలించగలం" అని పిలుపునిచ్చిన వైద్యులు



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన (అవును! మనం టీబీని నిర్మూలించగలం) అనే నినాదంతో ఈ సదస్సును చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ, టీబీ అనేది ప్రాణాంతక వ్యాధి కాదని, ప్రజల్లో అవగాహన, సరైన చికిత్స ఉంటే దీనిని సమాజం నుండి పూర్తిగా తరిమికొట్టవచ్చని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే మరిపెడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ పూజిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ పరీక్షలు, మందులు పూర్తి ఉచితంగా లభిస్తాయని, రోగులు మందులు మధ్యలో ఆపకుండా పూర్తి కోర్సు వాడాలని సూచించారు. ప్రభుత్వం టీబీ బాధితులకు 'నిక్షయ్ పోషణ్ యోజన' ద్వారా ప్రతి నెలా 500 రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు.పాల్గొన్న సిబ్బంది:ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మికుమారి, ఎల్.టి అనిత, అనూష, స్టాఫ్ నర్స్ పద్మ, రత్న కుమారి, ఏ ఎన్ ఎం ఎస్ చంద్ర కళ, స్వప్న,ప్రవీణ్, తులాసమ్మ ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని టీబీ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24. జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యాసంగి 2025--26 ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత అధికారులకు కీలక దిశానిర్దేశాలు చేశారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు, రవాణా, కాంట్రాక్టర్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా నిర్ణయించబడింది అని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఐకేపీ , పీఏసీఎస్, మెప్మా, ఎఫ్ సి ఓ ఆధ్వర్యంలో మొత్తం 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ( పి పి సి) ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి, వరి కోతలు ప్రారంభమయ్యే ప్రాంతాలకు అనుగుణంగా వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు సులభంగా చేరుకునే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి గరిష్ట సౌలభ్యం కల్పించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. అలాగే ప్రతి కేంద్రంలో మద్దతు ధరలు, కంట్రోల్ రూమ్ నెంబర్లు, సెంటర్ ఇన్‌చార్జ్‌ల వివరాలు మరియు



రైతులకు అవసరమైన సూచనలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట కోతల పురోగతిని సమీక్షిస్తూ, రైతులకు టోకెన్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలింపు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అకాల వర్షాల పరిస్థితులపై వాతావరణ శాఖ నుంచి నిరంతర సమాచారం అందించబడు తుందని, దానికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మరియు రైస్ మిల్లర్లు అప్రమత్తంగా వ్యవహరించి, ధాన్యం నాణ్యతను కాపాడుతూ, ఆలస్యం లేకుండా సకాలంలో మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకుని కొనుగోలు ప్రక్రియలో సహకరించాలని సూచించారు. అలాగే, ధాన్యం కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రైతుల బ్యాంక్ ఖాతాల్లో 48 గంటల్లో చెల్లింపులు జమఅయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణా, కాంట్రాక్టర్లు తమ ఒప్పందాల ప్రకారం వాహనాలను సమయానికి అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు ఈ ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతా రామారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహనబాబు, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) రాము, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీమతి శిరీష, డిసిఓ ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారి, ఏసీపీలు మరియు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24): ఏప్రిల్ నెల 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు జరిగే సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, డి. ఎఫ్. ఓ రేవంత్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఈసారి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అందుకు తగ్గట్టు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ నుంచి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు 3 రోజుల పాటు భక్తులను అనుమతిస్తున్నట్లు, ఫారహాబాద్ నుంచి లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు, భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రమాద వశాత్తు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అటవీ శాఖ సిబ్బందితో కలిసి పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని రాత్రి వేళల్లో నడిచే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మధ్య మధ్యలో సోలార్ లైట్లును ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సులు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట డిపో నుంచి భక్తుల సౌకర్యార్థం విరివిగా బస్సులను ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ డిఎం ను కలెక్టర్ ఆదేశించారు. వైద్య శాఖ తరపున పలు చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సిబ్బందీని, అంబులెన్స్ లను




24 గంటలు పర్యవేక్షణ జరిపేలా ఏర్పాటు చేయాలని కింద గుండం దగ్గర వైద్య సిబ్బంది అన్ని రకాల సదుపాయాలతో సంసిద్ధంగా ఉండాలని డిఎంహెచ్ఓను, కలెక్టర్ ఆదేశించారు. అధిక సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని, వేసవి కాలంలో కావున భక్తులకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆర్ డబ్ల్యుయస్ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. సలేశ్వరం జాతరకు వచ్చే వాహనాలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, వాహనాల అనుమతి తదితర అంశాలను పోలీస్, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా అడవిలో ప్లాస్టిక్ వినియోగించకుండా చూడాలని, రెండు రోజుల్లో అన్ని శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తాను కూడా పర్యటించి, పకడ్బందీ ఏర్పాట్లు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా సలేశ్వరం జాతరకు గర్భిణీ మహిళలు, శ్వాసకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు సలేశ్వరం జాతరకు రాకుంటే మంచిదని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని టాపిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అందుకు అధికారులు కమిటీ సభ్యులు చెంచు సంఘాల నాయకులు పోలీస్ శాఖకు సహకారాలు అందించాలని, సలేశ్వరం జాతరను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు, ఆర్డబ్ల్యుఎస్ డిఈ, వివిధ శాఖల అధికారులు, సలేశ్వరం ఆలయ కమిటీ సభ్యులు, చెంచు సంఘాల నాయకులు లింగస్వామి, గురువయ్య, ఈర్లపెంట సర్పంచ్ శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలి

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 24): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో మహాసభ ఎండి లాల్ హైమద్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో సిఐటియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశ నాయక్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని కనీస వేతనము రోజుకు 600 ఇవ్వాలని వివిధ డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని ఎంపీడీవో రాఘవులు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ మల్లేష్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశనాయక్ మాట్లాడుతూకేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా



బీబీజీ రాంజీ బిల్లును తీసుకురావడం కూలీల నోట్లో మట్టి కొట్టినట్లేనని అన్నారు వెంటనే ఈ బిల్లును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సీనియర్ నేట్లుగా ఉన్నటువంటి మీట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలన్నారు ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు 8 వారాల బిల్లులను చెల్లించాలని అన్నారు. రోజుకు ఆరు వందల రూపాయల కూలి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మంచినీళ్లు, టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూలీలకు అందించాలని అన్నారు. పారా, తట్టా, గడ్డపారలకు, ప్రతి సంవత్సరం ప్రభుత్వమే కూలీలకు అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందల వంద రోజులు పని పూర్తయిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు చెల్లిస్తామని అన్నారు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దిక్కులేని ఒంటరి మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని అన్నారు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కారం చేయకపోతే రేపు జరిగే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దెల కృష్ణయ్య, అంజనేయులు, శంకర్, కృష్ణయ్య, రాణి,దశరథం, ఉపాధి హామీ కూలీలందరూ పాల్గొన్నారు.

# ఈనెల 26న ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కాలేజీల బంద్‌ను జయప్రదం చేయండి..




తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24.పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ని విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఇవ్వాల్సిన 218 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఈనెల 25, 26 తేదీలలో డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల బంద్‌కు పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగింది. పి.డి.ఎస్.యు ఆధ్వరంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో జిల్లాలో బంద్‌ను విజయవంతం చేయాలని ప్రభుత్వ , ప్రైవేటు యాజమాన్యంలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్ మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 8.7 శాతం మాత్రమే నిధులు కేటాయించారని, అది విద్యార్థుల అవసరాలకు సరిపోదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పేద విద్యార్థులు స్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రైవేటు కాలేజీలు ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇవ్వమంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థుల సమస్యలపై మొండి వైఖరి ప్రదర్శిస్తోందని పిడిఎస్యు నాయకులు ఆరోపించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని, విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25, 26 తేదీలలో డిగ్రీ, పీజీ, బీఫార్మసీ, బీఈడీ, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కాలేజీల బంద్‌ను విజయవంతం చేయాలని పిడిఎస్యు పిలుపునిచ్చింది. సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, యాజమాన్యాలు కూడా ఈ బంద్‌కు సహకరించాలని కోరారు... అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోతే పిడిఎస్యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేని పక్షంలో ఈ జిల్లాల ఎమ్మెల్యే ,మంత్రుల ఇల్లు ముట్టడిస్తాం. వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సందీప్, మహేష్, వినయ్, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మహనీయుల త్యాగం ఎనలేనిది: నూతన జయంతోత్సవాల కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 24 స్వతంత్ర భారతావనిలో బడుగు బలహీన వర్గాల హక్కులు సామాజిక అసమానతలు రూపుమాపడానికి కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ మహాత్మా జ్యోతిభా పూలే జయంతోత్సవాల ను పురస్కరించుకుని ఏప్రిల్ మాసంలో జరపనున్న ఉత్సవాలకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అన్ని దళిత సంఘాలు ఆధ్వర్యంలో మంగళ వారం రాజారాం పల్లి లోని ఎస్ ఆర్ గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీ ను ఎన్నుకున్నారు. నూతన జయంతోత్సవాల కమిటీ చైర్మన్ గా మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చెన్న కుమార స్వామి ని కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి రాబోయే తరాలకు స్ఫూర్తి నింపుతామని అన్నారు. జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు, మంతెన లక్ష్మణ్, కోడి గంగయ్య, చుంచు మల్లేష్, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల తిరుపతి, చీమల కనకయ్య, దూడ భూమయ్య,ప్రధానకార్యదర్శి మంతెన సంజీవ్, దేవి రవీందర్, ముఖ్య సలహాదారులు గజ్జల రాజేశం, వర్కపురం రవి, నేతరి మల్లేశం, ఆరెల్లి మహేష్, చొప్పదండి ,లక్ష్మణ్,సలహాదారులు, బోయిని మధు, ఆరెల్లి అనిల్,కోశాధికారి వద్కపురం అశోక్, సంయుక్త కార్యదర్శిలు, బెంబడి నరేష్, ఓరగంటి నాగేష్, దావుల అనిల్, సహాయ కార్యదర్శి లు, చిలుక అనిల్, మంతెన స్వామి, ఉప్పులేటి మారుతి, పాక రవీందర్, ప్రచార కార్యదర్శిలు, గౌరీ చిరంజీవి, జంగిలి హనుమాన్లు, దొనకొండ శంకర్, కనుకుట్ల రఘువర్ధన్, కార్యవర్గ సభ్యులు, మన్నె జితేందర్, గుమ్మడి లక్ష్మీనారాయణ, చిన్న సత్తయ్య, కుశనపల్లి రాయమల్లు, దూటా శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఫలితాల్లో 'ఆజాద్' జయభేరి..

## 35 మంది పరీక్ష రాస్తే 34మందికి సీట్లు హర్షం వ్యక్తం చేసిన ఆజాద్ యాజమాన్యం



కోచింగ్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు కూసుమంచి, మార్చి24 (తెలంగాణకెరటం) : గురుకు పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు. గతనెలలో వెలువడిన నవోదయ ఫలితాలలో 24 సీట్లు సాధించిన ఆనందం మరువక ముందే మంగళవారం విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు చదువుతున్న 35మంది విద్యార్థులలో 34మంది సీట్లు సాధించి తమ విద్యార్థులు జయభేరి మోగించి జయహో ఆజాద్ అని చాటి చెప్పారని తెలిపారు. ప్రముఖ పాఠశాలల్లో సీట్లు కైవసం.. తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన 35మంది విద్యార్థులకు 34మంది రాష్ట్రంలోని ప్రముఖ గురుకుల పాఠశాలలైన సర్వేల్, చౌటుప్పల్, ఏన్కూర్, బూర్గంపహాడ్, వైరా, ముదిగొండ, రఘునాథపాలెం తదితర గురుకులాలలో సీటు సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ ఈ ఘనతకు కారణమైన తమ పాఠశాలలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తు ఫణంగా పెట్టి మాకు అప్పగించిన తల్లిదండ్రులకు వినమ్రంగా అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ విజయం వెనుక విద్యార్థుల కఠోర శ్రమ, యాజమాన్యం అకుంఠిత కార్యదక్షత తోడైతేనే ఇదంతా సాధ్యమైందని కొనియాడారు. ఈ విజయ పరంపర రాబోయే విద్యాసంవత్సరానికి కూడా ఇలాగే కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## నేడు వెలగటూర్ పీ ఎచ్ సి లో ప్రత్యేక వైద్య శిబిరం : పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ తేజస్విని

తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 24 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మార్చి 25న వెల్గటూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ తేజస్విని తెలిపారు బుధవారం ఉదయం 9 గంటల నుండి జనరల్ మెడిసిన్ గైనకాల జీ, చిల్డ్రన్ డెంటల్ ఆర్థోపెడిక్ కంటి స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ ఖో ఖో జట్టు కోచ్గా చెన్నారం వెంకటప్ప



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా కొడంగల్ క్రైమ్ ప్రతినిధి మార్చి 24 పాలమూరు యూనివర్సిటీ ఖో ఖో జట్టు మంగళవారం కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరికి బయలుదేరింది. ఆల్ ఇండియా సౌత్ జోన్ ఖో ఖో టోర్నమెంట్ ఈ నెల 26 నుండి 29 వరకు నిర్వహించబడనుండగా ఈ పోటీల్లో పాల్గొనేందుకు జట్టు సిద్ధమైంది. ఈ జట్టుకు కోచ్‌గా చెన్నారం వెంకటప్ప వ్యవహరించనున్నారు.చెన్నారం వెంకటప్ప ప్రస్తుతం మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కోచ్‌గా నియామకం కావడం పట్ల మద్దూరు మరియు నిడ్జింత మండల విద్యాధికారులు బాలకిష్టప్ప, ఆంజనేయులు, రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవితతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జట్టు సభ్యులు ఉత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.



# నియోజకవర్గాల.. పునర్విభజన!

## 816కు పెరగనున్న లోక్‌సభ స్థానాలు

- ఈ సెషన్‌లోనే పునర్విభజన బిల్లు
- వేగంగా అడుగులు వేస్తున్న కేంద్రం
- వామపక్ష, ఎన్డీఏ కూటమి పార్టీలతో చర్చలు
- కాంగ్రెస్ పార్టీతో మాట్లాడనున్న అమిత్ షా
- 2011 జనాభా ప్రతిపాదికన 50శాతం సీట్లు పెంపు
- 816కు పెరగనున్న లోక్‌సభ సీట్లు
- అసెంబ్లీల సీట్లు 4,123 నుంచి 6,185 పెరుగుదల
- లోక్‌సభ, అసెంబ్లీలో 33% మహిళలకు రిజర్వేషన్
- ఏపీ అసెంబ్లీలో 263, తెలంగాణలో 179కి పెరిగే చాన్స్
- తెలంగాణలో 26, ఏపీలో 38 లోక్‌సభ సీట్లు పెరిగే అవకాశం

దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ స్థానాలను 50శాతం పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి సిద్ధమైంది. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలు 816కి పెరగనున్నాయి. ఇదే విధంగా దేశవ్యాప్తంగా అసెంబ్లీ స్థానాలు కూడా 4,123 నుంచి 6,185కు పెరుగుతాయి. అటు లోక్ సభలోనూ, ఇటు అసెంబ్లీలోనూ 33 శాతం సీట్లు మహిళల కోసం రిజర్వ్ చేస్తారు. ఈ ప్రతిపాదనలో భాగంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు గణనీయంగా పెరగనున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాలు 26కు.. అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి పెరగనున్నాయి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి.. అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 263కు చేరే అవకాశం ఉంటుంది. తెలంగాణ కెరటం:

### ఈ పార్లమెంట్ సెషన్‌లోనే...

ఈ ప్రతిపాదనను అమలు చేయడానికి అవసరమైన బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఈ బిల్లును ఆమోదింపజేయాలని కేంద్రం భావిస్తోంది. 2029 సాధారణ ఎన్నికల నుంచే ఈ కొత్త వ్యవస్థ అమలులోకి వచ్చే అవకాశం ఉంది. జనాభా ఆధారంగా ప్రతినిధిత్వాన్ని పెంచడం, ప్రజల సమస్యలను మరింత సమర్థవంతంగా ప్రతిబింబించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.


### 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా

దేశంలో లోక్‌సభ, శాసనసభ స్థానాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకోవాలని నిర్ణయించింది. ఇదే సమయంలో దేశంలో లోక్‌సభతోపాటు 28 రాష్ట్రాలలో శాసనసభ స్థానాలను గంపగుత్తగా 50 శాతం పెంచాలని నిర్ణయించింది.. అందులో 33 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేయనుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే సార్వత్రిక ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించనుంది. పునర్విభజన తర్వాత దేశంలో లోక్‌సభ స్థానాలు 543 నుంచి 816కు పెరగనున్నాయి. ఇందులో మహిళలకు 33 శాతం అంటే 270 స్థానాలను రిజర్వేషన్ చేయనున్నారు.

### పెరగనున్న లోక్‌సభ సీట్లు

ఈ కొత్త ప్రతిపాదన అమలైతే రాష్ట్రాల వారీగా లోక్‌సభ సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 120కి, బీహార్‌లో 40 నుంచి 60కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయి. అలాగే ఏపీలో 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి పెరుగుతాయి. జనాభా నియంత్రణ పాటించడం వల్ల తమ ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆందోళన చెందుతున్న దక్షిణాది రాష్ట్రాల అనుమానాలను నివృత్తి చేసేందుకే, అన్ని రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50% సీట్లు పెంచుతున్నట్లు ప్రభుత్వం వివరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్డ్ స్థానాలు కూడా ఇదే నిష్పత్తిలో 84 నుంచి 126కి, 47 నుంచి 70కి పెరుగుతాయి. ఇక రాష్ట్రంలో ఒక్కో శాసనసభ స్థానం పరిధిలో సగటున 1.60 లక్షల మంది ఓటర్లు ఉంటారనే అంచనాలున్నాయి.





### రంగంలోకి అమిత్ షా..

ఎన్డీయే సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీలకు వెల్లడించినట్లు తెలుస్తోంది.కేంద్ర హోంమంత్రి అమిత్ షా,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ నేతృత్వంలో జరిగిన భేటీలో ఈ నిర్ణయంపై మిత్రపక్షాలకు వివరించారు. ఇదే సమయంలో కాంగ్రెసేతర విపక్షాలతోనూ విడిగా ఎన్డీఏ ప్రతినిధుల సమావేశమై ఈ నిర్ణయాన్ని ప్రకటించి మద్దతు ఇవ్వవలసిందిగా కోరినట్టు తెలుస్తోంది. ఇక.. కాంగ్రెస్ పార్టీతోనూ అమిత్ షా స్వయంగా మాట్లాడనున్నారు.

### ఎస్సీ, ఎస్టీలకు..

దేశంలో ప్రస్తుతం ఎస్సీ రిజర్వుడ్ లోక్‌సభ సీట్లు 84 ఉన్నాయి.ఎస్టీ వర్గాలకు సంబంధించి రిజర్వుడు లోక్‌సభ స్థానాలు 47 ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో సీట్ల పెంపు నేపథ్యంలో అదే దామాషాలో వారి సీట్లు పెరగనున్నాయి. ఎస్సీ, ఎస్టీ ఓటర్లు గరిష్టంగా ఉన్న చోట ఆయా వర్గాలకే సీట్లు కేటాయించనున్నారు. ఈ సామాజిక వర్గాలకు అసెంబ్లీ స్థానాలు కూడా అదే నిష్పత్తిలో పెరగనున్నాయి.

### ఇది ఐదోసారి...

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక నియోజకవర్గాల పునర్విభజనను గతంలో నాలుగు సార్లు (1952, 1963, 1973, 20022008) కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. ప్రస్తుతం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన ఐదోది కావడం గమనార్హం. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే బిల్లును 2023లో పార్లమెంటు ఆమోదించింది. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పిస్తూ (ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌తో కలిపి) 128వ రాజ్యాంగ సవరణ చేసింది. ఈ నేపథ్యంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### 50% పెంపు

దేశంలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ, శాసనసభ స్థానాలను గంపగుత్తగా 50% పెంచాలని నిర్ణయించింది. ఆ మేరకు లోక్‌సభ, శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టే బిల్లును పార్లమెంటు రెండింట మూడొంతుల మెజార్టీతో ఆమోదించాల్సి ఉంటుంది.ఆ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేసేందుకు అన్ని రాజకీయ పార్టీలతో కేంద్ర ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ప్రస్తుత సమావేశాల్లోగానీ లేదా వర్షాకాల సమావేశాలు లేదంటే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పార్లమెంటులో ఆ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

### ఏపీ, తెలంగాణలో..

ఏపీలో ప్రస్తుతం లోక్‌సభ స్థానాలు 25 ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో 50% అంటే 12.5 స్థానాలు పెరగాలి..కానీ, 50% స్థానాలు పెంచేటప్పుడు 12.4 స్థానాలు వస్తే.. దాన్ని 12గానే పరిగణించి స్థానాలు పెంచుతారు. అదే 12.6 స్థానాలు వస్తే.. దాన్ని 13 స్థానాలుగా పరిగణించి పెంచుతారు. ఈ నేపథ్యంలో ఏపీలో 12.5 స్థానాలు వస్తే లాటరీ వేస్తారు. ఆ లాటరీలో రాష్ట్రానికి అనుకూలంగా ఫలితం వస్తే 13 స్థానాలు..ప్రతికూలంగా వస్తే 12 స్థానాలనే పెంచుతారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విజన తర్వాత రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 37 లేదా 38కి పెరుగుతాయి. ఇందులో 33% అంటే 12 లేదా 13 స్థానాలు మహిళలకు రిజర్వేషన్ చేస్తారు. ఇక రాష్ట్రంలో ప్రస్తుతం 175శాసనసభ స్థానాలు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అసెంబ్లీ సీట్లు 262 లేదా 263కు పెరుగుతాయి. అందులో 33% అంటే 86 లేదా 87 స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేస్తారు. ఇక.. తెలంగాణలో ప్రస్తుతం 119 అసెంబ్లీ స్థానాలు, 17 లోక్ సభ స్థానాలున్నాయి. తాజా నిర్ణయంతో అసెంబ్లీకి 179 స్థానాలు, లోక్ సభకు 26 సీట్లు పెరిగే అవకాశం ఉంది.

## జిన్నారం కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



తెలంగాణ కెరటం మార్చి 24 జిన్నారం మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి  సంగారెడ్డి జిల్లా జిన్నారం శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రికను బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ములగోవర్ధన్ రెడ్డికి రామాలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఈనెల 27న కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్ గోవర్ధన్ రెడ్డి ప్రవీణ్ నరేందర్ రెడ్డి సూర్యనారాయణ తుడుం రవి పాల్గొన్నారు.

## కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, కలెక్టర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : జగిత్యాల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఏప్రిల్ 01 నుండి 03 వరకు నిర్వహించనున్న చిన్న హనుమాన్ జయంతి మహోత్సవాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణను క్రమబద్ధీకరించాలని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, మాలవిరమణ ప్రాంతాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాకపోకలు జరిగే మార్గాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా సిబ్బందిని నియమించాలని, అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి  జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



తెలంగాణ కెరట సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 24.జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఐపీసీ, టీఎస్ ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తపరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులను పరిశీలించి సింగల్ విండో ద్వారా అనుమతులు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో 36 పరిశ్రమలకు గాను 63 అప్రూవల్స్ వివిధ శాఖల  ద్వారా వచ్చాయని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సంబంధిత అధికారులు  నిబంధనల మేరకు ఆమోదించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంబంధించిన టీప్రైడ్ పథకం కింద 82 యూనిట్లు మంజూరు చేస్తూ తీర్మానించామన్నారు. సమావేశం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి. సీతారాం, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బి. యాదగిరి,డి.పి.ఓ. కె. యాదగిరి , యస్. సి డెవలప్మెంట్ అధికారి దయానంద రాణి, యస్. టి డెవలప్మెంట్ అధికారి కె. శంకర్, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి గారు ఇతర అధికారులు పాల్గొన్నారు..

## స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ గంట్యాల రవిందర్

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 09 మార్చి నుండి 13 జూన్ వరకు రెండు వారాల పాటు నిర్వహించనున్న స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ కోర్సుల 02,వ బ్యాచ్ ప్రారంభమైనట్లు జగిత్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ గంట్యాల రవిందర్ తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జాయిన్ కావాలని కోరారు. బేసిక్ కోర్స్ ఆన్ సిఎన్సి లేత్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామ్మింగ్, బేసిక్ కోర్స్ ఆన్ సిఎన్సి మిల్లింగ్ మెషిన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామ్మింగ్, అవార్నెస్ కోర్స్ ఆన్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, జూనియర్ రోబోట్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామర్ ఏఆర్సీ వెల్డింగ్, బేసిక్ కోర్స్ ఆన్ ఎలక్ట్రికల్ వెహికల్స్, జూనియర్ ప్రోడక్ట్ డిజైనర్ ఉసింగ్ క్యాడ్ 02 డీ అండ్ 03 డీ ఫీచర్స్ ఈ కోర్సెస్ యువతకు స్కిల్స్ డెవలప్మెంట్ కు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశన్ని ఉపయోగించుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఐటీఐ, ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ అర్హత కల్గిన 18 సం.లు దాటిన యువత అందరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గంట్యాల రవిందర్ కోరారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్ లు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్ ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు  పాటించాలని, అతిక్రమించిన వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రులు, క్లినిక్స్ వంటి వైద్య సంస్థలు ప్రభుత్వ నియమాల ప్రకారం నమోదు అయి, ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని సూచించారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని తెలిపారు. శిశు హత్యలను నివారించడానికి రూపొందించిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనుమతుల కోసం రిజిస్ట్రేషన్ సమయంలో వివరాలు సమర్పించిన డాక్టర్ల ద్వారానే వైద్య సేవలు అందించాలని, కొత్తగా ఎవరైనా చేరితే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లలో వారి వివరాలను మళ్ళీ జతచేయాలని, అలా చేసిన తర్వాతనే వారి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్లు, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని పరిశీలించి నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతి నెల 05,వ తేదీ లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అప్పజెప్పాలని, ఫారం ఎఫ్ లు ఆన్ లైన్ లో ఆఫ్ లైన్ లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అలా చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయనే ఫ్లెక్సీ బోర్డులు, ఫామ్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్ లపై రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని తెలిపారు. డిప్యూటీ డీఎం హెచ్వో వెంట ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, సూపర్ వైజర్లు నాగభూషణం, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు ప్రజలలో అవగాహన పెంపొందించాలి  జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ సిబ్బందికి అలాగే ప్రజలకు క్రమంగా క్షయ వ్యాధి (టీబీ) పరీక్షలు నిర్వహించి, డయాలసిస్ చేయాల్సిందిగా వైద్య అధికారులకు ఆదేశించారు. క్షయవ్యాధి (టీబీ) పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, సమయానికి పరీక్షలు చేయించుకొని సరైన చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన పేర్కొన్నారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలను పాటించడం ద్వారా వ్యాధిని త్వరగా నియంత్రించవచ్చని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. టీబీ లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు, చికిత్సపై వైద్య అధికారులు ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలకు క్షయ వ్యాధి పట్ల పూర్తి స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలకు సందేశాన్ని చేరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, వైద్య ఆరోగ్య అధికారి డా.సుజాత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రబీ మార్కెటింగ్ సీజన్ 2025--26



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24:  కు సంబంధించిన ప్యాడి కొనుగోలు (పడ్డీ ప్రొకర్మెంట్) , ఒపమ్స్ ఎంట్రీల పై జిల్లా స్థాయి అవగాహన , శిక్షణ కార్యక్రమం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్ రెవెన్యు అధ్యక్షత వహించిన ఈ ఈ కార్యక్రమంలో ప్యాస్ , ఐకేపీ వంటి కొనుగోలు సంస్థలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 01 ఏప్రిల్ 2026 నుండి ప్యాడి కొనుగోలు కేంద్రాలు (పీపీసీ లు) ప్రారంభం కావడానికి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్ని సంస్థలకు స్పష్టమైన సూచనలు జారీ చేయబడినవి. ప్రతి పీపీసీ లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుట పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, మాయిశ్చర్ మీటర్లు, ప్యాడి క్లీనర్లు , ఇతర అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే ఒపమ్స్ , ప్రొకర్మెంట్ యాప్ లో రైతుల వివరాలు సరిగా,  తక్షణం నమోదు చేయడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం, నాణ్యత ప్రమాణాలు ,  తేమ శాతం (మొయిసచర్ నార్మ్స్) పాటించడం, ప్రభుత్వ కొనుగోలు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడం పై విస్తృతంగా అవగాహన కల్పించారు.  రైతులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, సమయపాలన తో కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం రెండు సెషన్లలో ఉదయం సెషన్ (10:30 ఎ యం నుండి 1:30 పీఎం వరకు): కామారెడ్డి ,ఎల్లారెడ్డి నియోజకవర్గాలుమధ్యాహ్నం సెషన్ (2:00 పీఎం నుండి 5:00 పీఎం వరకు): బాన్సువాడ , జుక్కల్ నియోజకవర్గాల వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్,  జిల్లా సహకార అధికారి (డీసీ ఓ), జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డీసీసో), జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై లక్ష్మీపూర్ మహిళా సంఘాల నిర్ణయం ఆదర్శనీయం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : ప్లాస్టిక్ నిషేధంపై లక్ష్మీపూర్ మహిళ సంఘాలు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 20 లక్షల నిధులతో రెండు మహిళా సంఘ భవన నిర్మాణాలకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఏటీసీ కేంద్రం ఏర్పాటుతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ సత్తిరెడ్డి, డీఈలు మిలింద్, హౌసింగ్ డీఈ సత్యనారాయణ, ఎమ్మార్వో వరందన్, ఆర్ఐ భూమయ్య, ఎంపివో రవి బాబు, ఏపిఎం రాజు, సత్తవ్వ, మహిళ సంఘం సభ్యులు, గ్రామ మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ ద్వారా లంచం.. ఏసీబీకి చిక్కిన ఎస్సై..!!



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి  త్రీ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న  పూర్లగొండ వెంకటేశ్వర్లును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పోలీసు స్టేషన్ లో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఫిర్యాదు దారుడికి చెందిన ఇసుక లోడ్ లారీని విడిచి పెట్టేందుకు ఎస్ఐ వెంకటేశ్వర్లు లంచం డిమాండ్ చేశారు. యూపీఐ పేమెంట్ ద్వారా రూ. 15 వేలు లంచం తీసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు 2026 ఫిబ్రవరి 28 న నమోదు చేయబడిన కేసులో ప్రస్తుతం సిద్దిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లను ఏసీపీ అధికారులు అరెస్టు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 ను సంప్రదించాలని ఏసీబీ అధికారులు కోరారు. వాట్సప్ మెంబర్ 9440446106, ఫేస్ బుక్, ఎక్స్ లో కూడా సంప్రదించవచ్చు అన్నారు. ఫిర్యాదు దారుడి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు వెల్లడించారు..!!

## చినుకు పడితే చిత్తడే ...!!



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24: కొద్దిపాటి వర్షానికే అతలాకుతలం. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం ! పట్టించుకునే నాధుడే లేడా ?...అధికారులు ఎక్కడ ?టౌన్ ప్లానింగ్ లో మార్పులు ఎక్కడ... ఎక్కడి వేసిన గొంగళి అక్కడే..!

## మల్యాల సర్పంచ్ బొట్ల జయ ప్రసాద్ లను సన్మానించిన ఏసీఎస్ రాజు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 24 : జిల్లాలోని మేజర్ గ్రామపంచాయతీ మల్యాల సర్పంచ్ శ్రీమతి బొట్ల జయ ప్రసాద్ లను భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, బిజెపి సీనియర్ నాయకులు ఏసిఎస్ రాజు మంగళవారం వారి గ్రామంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసిఎస్ రాజు మాట్లాడుతూ.. బిజెపి సీనియర్ నాయకుడు బొట్ల ప్రసాద్ మండలంలో మంచి సౌమ్యుడుగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. అందుకే మల్యాల ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని, వీరి పదవి కాలంలో మల్యాల గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బొట్ల ప్రసాద్ తనను సన్మానించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.






# ఇద్దరబ్బాయిలతో..


## స్టార్ హీరోలపై జాన్వీ కన్ను

- ప్రభాస్, అల్లు అర్జున్ వైపు జాన్వీ చూపు
- వారితో నటించేందుకు ప్రణాళికలు
- పాన్ ఇండియా లెవల్‌లో వెళ్లాలని ఆశ

# వీరయ్య.. కాంబో!

## బాబీతో మెగాస్టార్ కొత్త చిత్రం

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ఆసక్తికరమైన వార్త. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ మరోసారి పునరావృతం కానుంది. మెగాస్టార్ కెరీర్‌లో 158వ చిత్రంగా రానున్న ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ రెండో వారం నుంచి ప్రారంభం కానుంది. ఈ నెలాఖరులోగా సినిమాకు సంబంధించిన అధికారిక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి షెడ్యూల్‌లో చిరంజీవిపై కొన్ని పోలో ఎంట్రీ సన్నివేశాలను, ఆ వెంటనే ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించాలని దర్శకుడు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఇటీవల 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో విజయాన్ని అందుకున్న చిరంజీవిని ఈ సినిమాలో పూర్తిస్థాయి మాస్ అవతార్‌లో చూపించనున్నారు. అయితే కేవలం మాస్ అంశాలకే పరిమితం కాకుండా కుటుంబ భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేస్తూ బాబీ ఓ ప్రత్యేకమైన కథను సిద్ధం చేశారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవిని సరికొత్తగా ప్రజెంట్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' భారీ విజయం సాధించడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో, ఇండస్ట్రీలోనూ అంచనాలు రెట్టింపయ్యాయి. మాస్, ఎమోషన్ కలగలిపి రానున్న ఈ చిత్రం మెగాస్టార్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందేమో చూడాలి.



# సినిమాలకు.. విరామం!


- ఇకమీదట ప్రజాసేవపైనే దృష్టి
- అధికారికంగా ప్రకటించిన పవర్ స్టార్
- కొత్త సినిమాలకు కమిట్ అవలేదని వెల్లడి

పవర్ స్టార్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కొత్త చిత్రాలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. ప్రస్తుతం ఆయన ఏ కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదని, ఇప్పట్లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభించే ఆలోచన లేదని ఆయన బృందం 'పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్' అధికారికంగా స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రస్తుతానికి పవన్ కల్యాణ్ ఏ కొత్త సినిమా కమిట్‌మెంట్లు తీసుకోలేదు. ఆయన కొత్త ప్రాజెక్టులపై వస్తున్న ఊహాగానాలు వాస్తవం కాదు. సరైన సమయంలో ఏ విషయమైనా అధికారికంగా వెల్లడిస్తాం" అని ప్రకటనలో పేర్కొన్నారు. ఇక, 'ఓజీ' చిత్రానికి సీక్వెల్‌గా భావిస్తున్న 'ఓజీ2' అప్‌డేట్‌ను స్వయంగా పవన్ కల్యాణే సరైన సమయంలో తెలియజేస్తారని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా పవన్ కల్యాణ్ సినిమాలు చేస్తుండడం తెలిసిందే. ముఖ్యంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' తర్వాత మోహన్ రాజా, దేవ కట్టా వంటి దర్శకులతో చర్చలు జరుపుతున్నారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వదంతులకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు పవన్ టీమ్ ఈ ప్రకటన విడుదల చేసింది. మొత్తంగా, పవన్ కల్యాణ్ తన పూర్తి దృష్టిని రాజకీయ బాధ్యతలపైనే కేంద్రీకరించినట్లు ఈ ప్రకటనతో స్పష్టమైంది.

# రికార్డుల.. ధురంధర్

- పాత రికార్డులకు పాతర
- వెయ్యి కోట్ల క్లబ్‌లోకి ధురంధర్ 2 అడుగులు

బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర ఆవిష్కృతమవుతోంది. యువ నటుడు రణవీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, రంజాన్ సెలవులను అందిపుచ్చుకుని కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్ల గ్రాస్ మార్కును అధిగమించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో థియేటర్లు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా రణవీర్ సింగ్ నటన, ఆదిత్య ధర్ మేకింగ్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం కూడా సినిమా స్థాయిని పెంచింది. ఈ చిత్రం సృష్టిస్తున్న ప్రభంజనం ముందు పాత రికార్డులు కొట్టుకుపోతున్నాయి. 'గదర్ 2', 'జైలర్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల లైఫ్‌టైమ్ కలెక్షన్లను 'ధురంధర్' కేవలం నాలుగు రోజుల్లోనే దాటేయడం విశేషం. ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 114 కోట్లు వసూలు చేయడం దీని జోరుకు నిదర్శనం. తాజా ట్రేడ్ నివేదికల ప్రకారం ఈ చిత్రం సోమవారం కూడా బాక్సాఫీస్ వద్ద తన పట్టు నిలుపుకుంది. ప్రకారం పనిదినాల్లోనూ మంచి ఆక్యుపెన్సీతో నడుస్తుండటంతో, బుధవారానికల్లా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రణవీర్ సింగ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. ఇదే ఊపు కొనసాగితే, భారతీయసినిమా చరిత్రలో టాప్5 చిత్రాల సరసన నిలవడం ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.




Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net